
నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644

**నీలగిరి నిత్యపద్యం**
ఆటవెలది
---------------
ముచ్చటాడునంట మురిపాలతోముందు
గుసపములను వాడు వెనుక వారె
జాగరుకతతోన జనులతో మసులుకో
విజయలక్ష్మి వాక్కు వినుర నరుడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

**విలేకరులు కావలెను**
తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 195 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 24-10-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00



# దమ్ముంటే మమ్మల్ని ఎదుర్కో

- తమ మీదకు సైనికులను పంపించడం మానుకోని పాక్ ఉన్నతాధికారులే యుద్ధభూమికి రావాలి
- పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌కు టీటీపీ సవాల్

న్యూఢిల్లీ : అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
ఆఫ్ఘాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ ఉగ్రవాదులు పాక్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. పాక్ ఆర్మీ చీఫ్ మార్షల్ ఆసిం మునీర్ (కు టీటీపీ తీవ్ర హెచ్చరికలు చేసింది. దమ్ముంటే తమను ఎదుర్కోవాలంటూ సవాల్ విసిరింది. ఈ మేరకు వీడియో విడుదల చేసింది.తమ మీదకు సైనికులను పంపించడం మానుకోవాలని, బదులుగా పాక్ ఉన్నతాధికారులే యుద్ధభూమికి రావాలని సవాల్ చేసింది. ఈ మేరకు అక్టోబర్ 8న ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో జరిగిన ఆకస్మిక దాడి దృశ్యాలను టీటీపీ విడుదల చేసింది. ఈ దాడిలో 22 మంది పాక్ సైనికులు మరణించినట్లు పేర్కొంది. అయితే, ఈ వీడియోలో -మిగతా 2 లో




# ఆర్‌బిఐ రోజుకు 7 కిలోల బంగారం కొనుగోలు

- ఆర్‌బిఐ నిల్వలు 880 టన్నులకు చేరిక
- వీటి మొత్తం విలువ (దాదాపు) రూ.8.34 లక్షల కోట్లు)

న్యూఢిల్లీ : అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు భగ్గుమంటున్నప్పటికీ.. సెంట్రల్ బ్యాంక్‌లు మాత్రం కొనుగోళ్లను ఆపడం లేదు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) 200 కిలోల బంగారాన్ని కొనుగోలు చేసింది. రోజుకు సగటున 7 కిలోల బంగారాన్ని సొంతం చేసుకున్నట్లయ్యింది. ఈ ఏడాది బంగారం ధర 60 శాతం పైగా పెరిగినప్పటికీ.. ఇంత భారీ కొనుగోళు చేయడం గమనార్హం. దీంతో ఆర్‌బిఐ మొత్తం బంగారు నిల్వలు 880 టన్నుల స్థాయిని దాటింది. వీటి మొత్తం విలువ 95 బిలియన్ (దాదాపు) రూ.8.34 లక్షల కోట్లు) డాలర్లుగా ఉంది. సెప్టెంబర్‌తో ముగిసిన ఆరు నెలల కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఏకంగా 600 కిలోల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఆర్థిక సంవత్సరం 2024-25 చివరి నాటికి 879.58 టన్నులుగా ఉన్న మొత్తం బంగారం నిల్వలు.. సెప్టెంబర్ చివరి నాటికి 880. -మిగతా 2 లో

# ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేత

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆర్డినెన్స్ బిల్లు
- స్థానిక ఎన్నికలపై హైకోర్టులో వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు
- అందుకు నవంబర్ 7న మరోసారి కేబినెట్ సమావేశం
- 2028 జూన్ నాటికి ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పూర్తి చేయాలని నిర్ణయం

హైదరాబాద్,అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగింపునకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. హైకోర్టులో వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార -మిగతా 2 లో





# ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు

- ప్రజల సమస్యలపై గళమెత్తుతూనే ఉంటాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

యాదగిరిగుట్ట అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రాష్ట్రంలో 19 ఏళ్ల క్రితం ఎన్జీవోగా పుట్టిన తెలంగాణ జాగృతి సంస్థ ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీన రసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ జాగృతి సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ గా ఉన్నా ప్రజల సమస్యలపై గళ మెత్తిందన్నారు. ఇకపైనా అదే వైఖరిని కంటిన్యూ చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల తరపున మాట్లాడామని, ఏం చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో తెలంగాణ జాగృతి తన గళాన్ని వినిపించిందని అన్నారు. ప్రజల తరపున పోరాడాలంటే రాజకీయ పార్టే కానవసరం లేదన్న ఆమె.. కానీ ప్రజలు కోరుకుంటే -మిగతా 2 లో

# వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

- ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ
- హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్ అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత 12గంటల్లో ఉత్తర -మిగతా 2 లో



# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

## 'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి.

- పభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది
- పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు."కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. -మిగతా 2 లో

# బిజీబిజీగా చంద్రబాబు రెండోరోజు పర్యటన

- అబుదాబిలో పలువురు పారిశ్రామిక వేత్తలతో భేటీ



అమరావతి,
రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనను కొనసాగిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం అబుదాబీలో పర్యటించారు. అబుదాబీలోని పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో సీఎం నారా చంద్రబాబు -మిగతా 2 లో

# రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

- ఎవరికీ వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు
- కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు
- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, ఆప్తుడు రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ముఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రిని పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని -మిగతా 2 లో

# గగన్‌యాన్ మిషన్ పనులు 90శాతం పూర్తి

- గగన్‌యాన్ మిషన్ 2027లో చేపడతాం
- ఇస్రో చైర్మన్ నారాయణన్ వెల్లడి




బెంగళూరు అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
గగన్‌యాన్ మిషన్‌కు సంబంధించిన కార్యక్రమాలు దాదాపు 90శాతం పూర్తయ్యాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మిషన్‌కు సంబంధించిన సాంకేతికాభివృద్ధి పనులు చాలా జరుగుతున్నాయని అన్నారు. నంబర్ వన్ రాకెట్ రేటింగ్ కలిగి వుండాలని, లైఫ్ సపోర్ట్ సిస్టమ్, సిబ్బంది తప్పించుకునే వ్యవస్థ, మానవులకు సంబంధించిన, -మిగతా 2 లో

# పెటేగ్రిపోతున్న ఎంఐఎం ఆగడాలు

- గోరక్షకుడిపై దాడి అమానుషం
- శాంతిభదత్రల వైఫల్యానికి నిదర్శనం
- మధురానగర్ ప్రచారంలో కిషన్‌రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెంగళ్ రావు నగర్ డివిజన్, మధురానగర్‌లో ప్రచారం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై, మజ్లిస్ పార్టీ పెట్రేగిపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆదివారం ముఖ్యమైన నాయకులు -మిగతా 2 లో



## ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు

(మొదటి తరువాయి)

మాత్రం తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారవచ్చని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. తెలంగాణ జాగృతి కూడా రాజకీయపార్టీగా మారడం కూడా పెద్ద విషయం కాద న్నారు. కానీ సమయం, సందర్భంగా వచ్చిన వ్పుడు జాగృతి సంస్థ కూడా రాజకీయ పార్టీగా ఆవిర్భవించవచ్చని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల వల్ల ప్రజలకు మంచి జరగాలనేది తమ సంకల్పమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసమే ఈ నెల 25న నిజామాబాద్ లో తెలంగాణ జాగృతి జనం బాట యాత్రను ప్రారంభించి నాలుగు నెలల పాటు నిర్విరామంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. అందరి సలహాలు, సూచనలతో యాత్రను నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

## దమ్ముంటే మమ్మల్ని ఎదుర్కో

(మొదటి తరువాయి)



కనిపించిన కమాండర్ కాజిమ్‌గా పాక్ అధికారులు గుర్తించారు. ఈ మేరకు కాజిమ్ తలపై 10కోట్ల పాకిస్థానీ రూపాయల రివార్డు ప్రకటించారు. అతడి ఆచూకీ చెప్పిన వారికి ఈ మొత్తం ఇస్తామని వెల్లడించారు.

## ఆర్‌బిఐ రోజుకు 7 కిలోల బంగారం కొనుగోలు

(మొదటి తరువాయి)

18 టన్నులకు చేరింది. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు. ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న కారణంగా సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారానికి ఇటీవల చాలా డిమాండ్ పెరిగింది. ఈ కారణంగానే అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరిగాయి. ఈ కేంద్ర బ్యాంకులు, పెట్టుబడిదారులు ఆర్థిక ఆస్తిగా బంగారాన్ని నిరంతరం కొనుగోలు చేయడం వలన దేశీయ ధరలు కూడా పెరిగాయి. ఈ డిమాండ్ కారణంగానే సెప్టెంబర్ నెలలో బంగారం ధరలు అత్యధిక స్థాయికి చేరుకున్నాయి.

## వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నా గర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని తెలిపింది. శుక్రవారం ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పే ర్కొంది. కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు.. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## పెటేగ్రిపోతున్న ఎంఐఎం ఆగడాలు

(మొదటి తరువాయి)

భారీ ఎత్తున పాల్గొంటారని ఆయన తెలిపారు. మజ్లిస్ పార్టీకి చెందిన వ్యక్తి గోరక్షకుడిపై విచక్షణా రహితంగా దాడి చేసి, హత్యాయత్నం చేయడం దారుణమని కిషన్ రెడ్డి ఖండించారు. ఈ ఘటన రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి అద్దం పడుతోందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం మజ్లిస్ పార్టీని పెంచి పోషించి, ఆ పార్టీ కనుసన్నల్లోనే పనిచేసిందని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మజ్లిస్ పార్టీని బీఆర్ఎస్ బాటలోనే పెంచి పోషిస్తోందని విమర్శించారు. గోవులను రక్షిస్తున్న వ్యక్తిపై తుపాకులతో కాల్పులు జరిపి దాడి చేసే స్థాయికి వెళ్లారంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో మజ్లిస్ పార్టీ రౌడీయిజం, గూండాయిజం ఏ స్థాయిలో పెరిగిందో అర్థం చేసుకోవచ్చని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మజ్లిస్ పార్టీ నాయకుల దగ్గర అక్రమంగా తుపాకులు ఉన్నాయని, రాష్ట్రంలో ఆ పార్టీ ప్రమాదకర శక్తిగా, మతోన్మాద శక్తిగా పెట్రేగిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గతంలో పనిచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కానీ పనిచేసే పరిస్థితి లేదని అన్నారు. మజ్లిస్ పార్టీ అక్రమాలను, దుర్మార్గాలను తుదముట్టించాలంటే బీజేపీతోనే సాధ్యం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ తరఫున గతంలో పనిచేసిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం ఆ పార్టీ దివాళాకోరుతనానికి అద్దం పడుతోందని ఆయన విమర్శించారు.

## ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేత

(మొదటి తరువాయి)




ప్రసార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు వివరించారు. ప్రపంచంలోనే పొడవైన ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పునరుద్ధరించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. మిగిలిన సొరంగం పనులను అత్యాధునిక డ్రిల్లింగ్ నైపుణ్యం తో చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. గ్రావిటీ ద్వారా 3.50 లక్షల ఎకరాలకు నీళ్లను అందించటంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు సొరంగం తవ్వకానికి వాడిన టన్నెల్ బోరింగ్ మిషన్ కాకుండా అధునాతన డ్రిల్లింగ్ పద్ధతులను అనుసరించేందుకు కేబినెట్ అనుమతించింది. అంచనా వ్యయంలో ఎలాంటి మార్పు లేకుండా మిగిలిన పనులు కూడా పూర్తి చేసేందుకు కాంట్రాక్టు ఏజెన్సీ ముందుకు వచ్చింది. అదే కాంట్రాక్టు కంపెనీకి సొరంగం తవ్వకం పూర్తి చేసే పనులు అప్పగించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి తెలిపారు. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగంలో రెండు వైపుల నుంచి ఇప్పటి వరకు 35 కిలో మీటర్ల సొరంగం తవ్వకం పూర్తయింది. ఫిబ్రవరి 22న జరిగిన దురదృష్టకర ప్రమాదంతో పనులు ఆగిపోయాయి. మిగిలిన 9 కిలోమీటర్ల సొరంగ మార్గం తవ్వడానికి అటవీ, పర్యావరణ, వన్య ప్రాణులకు ఇబ్బంది లేకుండా అత్యాధునిక పరిజ్ఞానాన్ని వాడాలని కేబినెట్ ఆమోదించిందని మంత్రి వెల్లడించారు. 2028 జూన్ నాటికి ఎస్ ఎల్ బీ సీ ని పూర్తి చేయాలని గడువుగా నిర్ణయించుకుంది. 2. బీసీ రిజర్వేషన్ల పై ఇప్పటికే హై కోర్ట్ మధ్యంతర తీర్పు, సుప్రీం కోర్టు తీర్పుల నేపథ్యంలో న్యాయ నిపుణుల సలహాలు సూచనల ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళ్లాల్సి ఉంటుందని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్థానిక ఎన్నికలపై హైకోర్ట్‌లో ఉన్న ఒక పిటిషన్ నవంబర్ 3న విచారణకు రానుంది. ఆ రోజున హైకోర్టులో వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. అందుకే నవంబర్ 7న మరోసారి కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం జరిగింది. ఆ రోజున రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని కేబినెట్ తీర్మానించింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లో సెక్షన్ 21(3)ని తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అసెంబ్లీ ప్రొరోగ్ అయినందున చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తో ఆర్డినెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆర్డినెన్స్ ప్రతిపాదన ఫైలును గవర్నర్ గారికి పంపించాలని మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను వేగంగా పూర్తి చేయాలని కేబినెట్ చర్చించింది. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎల్బీ నగర్ టిమ్స్, సనత్ నగర్ టిమ్స్, అల్వాల్ టిమ్స్ నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనలకు రాష్ట్ర క్యాబినెట్ సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ఈ నిర్మాణలను ఎక్కడ చేపట్టాలనే దానిపై విద్యుత్ శాఖ తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించింది. రామగుండంలో 52 ఏళ్ల క్రితం నాటి రామగుండం థర్మల్ స్టేషన్ (RTS-B 62.5 మెగావాట్ల యూనిట్) కాల పరిమితి ముగిసినందున దానిని తొలగించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఇప్పుడున్న విద్యుత్తు అవసరాలు, రాబోయే పదేండ్ల విద్యుత్తు డిమాండ్ అంచనాలకు అనుగుణంగా భవిష్యత్తు ప్రణాళిక తయారు చేయాలని విద్యుత్తు శాఖను కేబినేట్ ఆదేశించింది. అందుకు అవసరమైన విద్యుత్తు ఉత్పత్తికి అనుసరించాల్సిన వ్యూహాలను నివేదించాలని సూచించింది.

## ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

(మొదటి తరువాయి)

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్. జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

## బిజీబిజీగా చంద్రబాబు రెండోరోజు పర్యటన

(మొదటి తరువాయి)



నాయుడు భేటీ అయ్యారు. మొత్తం తొమ్మిది కీలక మీటింగ్‌లు, విజిట్‌లలో సీఎం చంద్రబాబు బృందం పాల్గొనుంది. ముఖ్యంగా పెట్టుబడులపై స్థానిక పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ అహ్మద్ జైసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈఓ మన్సూర్ అల్ మన్సూరీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ విభాగం చైర్మన్ ఖలీఫా ఖౌరీతో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, పారిశ్రామిక భాగస్వామ్యాలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. అదే విధంగా లులూ గ్రూప్ సీఎండీ యూసఫ్ అలీ, అగితా గ్రూప్ సీఈఓ సల్మీన్ అలమెరీ, మస్దార్ సిటీ సీఈఓ మహ్మద్ జమీల్ అల్ రమాహీలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో రిటైల్, ఇంధనం, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులలో పెట్టుబడులపై చర్చ జరగనుంది. అబుదాబీలోని యాస్ ఐల్యాండ్ పర్యాటక ప్రాజెక్టులను సందర్శించి, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా ఆలోచనలు పంచుకోనున్నారు. చివరిగా, భారత కౌన్సిల్ జనరల్ నివాసంలో ముఖ్యమంత్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు చంద్రబాబు హాజరుకానున్నారు.

## గగన్‌యాన్ మిషన్ పనులు 90శాతం పూర్తి

(మొదటి తరువాయి)

ఇతర అంశాలకు సంబంధించి ఇప్పటివరకు 90శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు. గగన్‌యాన్ మిషన్ 2027లో చేపడతామని, దానికన్నా ముందు ఇస్రో మూడు సిబ్బంది రహిత మిషన్లను చేపడుతుందని చెప్పారు. ఈ ఏడాది చివరిలోగా మొదటి మానవ రహిత మిషన్ హ్యూమనాయిడ్ వాయుమిత్ర ప్రారంభమ వుతుందన్నారు. ముగ్గురు సభ్యులతో కూడిన బృందాన్ని 400 కిలోమీటర్ల దూరంలో గల కక్ష్యలోకి ప్రవేశపెట్టి మూడు రోజులపాటు వుంచి, తిరిగి సురక్షితంగా హిందూ మహా సముద్ర జలాల్లో దింపాలన్నది గగన్‌యాన్ ప్రాజెక్టు లక్ష్యంగా వుంది. ఈ ఏడాది జులై 30న నాసా, ఇస్రో కలిసి ప్రయోగించి సింథటిక్ అపెర్చ్యూర్ రాడార్ (నిసార్) ఉపగ్రహం బాగా పని చేస్తోందని, మరో పది పదిహేను రోజులు పాటు దీని కార్యకలాపాలు వుంటాయని నారాయణన్ చెప్పారు.

## రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

(మొదటి తరువాయి)

తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. కాంగ్రెస్ అవినీతికి ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారని అన్నారు. వీరి వాటాల పంచాయతీలో మాకు భాగస్వామ్యం వద్దు, మాకు సంబంధం లేదంటూ అధికారులు పారిపోతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాదిరి అధికారులకు శిక్ష కూడా పడుతుందని పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వేల కోట్లు సంపాదిస్తుంటే, మేము వందల కోట్లయినా సంపాదించవద్దా అని మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. పారిశ్రామికవేత్త నెత్తిన గన్ను పెట్టి బెదిరించారు అని పోలీసులు వెతుకుతున్న నిందితుడిని అరెస్టు చేయొద్దంటూ మంత్రిగారి కుమార్తె ఆపితే.. స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని వెళ్ళిపోయినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు ఎందుకు లేవని నిలదీశారు. రెండు మూడు రోజులపాటు తిట్టుకొని సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఇద్దరు కలిసి శాలువాలు కప్పుకుని స్వీట్లు పంచుకున్నారని మండిపడ్డారు.

## 2025 అక్టోబర్ 24, శుక్రవారం తెలుగు పంచాంగం




మాసం పక్షం
కార్తీక మాసం
శుక్ల పక్షం
తిథి
చతుర్థి: అక్టోబర్ 23 రాత్రి 9:59 అక్టోబర్ 24 రాత్రి 9:41 వరకు
పంచమి: అక్టోబర్ 24 రాత్రి 9:41 అక్టోబర్ 25 రాత్రి 9:43 వరకు
నక్షత్రం
జ్యేష్ఠ: అక్టోబర్ 23 రాత్రి 9:20 అక్టోబర్ 24 రాత్రి 8:41 వరకు
మూల: అక్టోబర్ 24 రాత్రి 8:41 అక్టోబర్ 25 రాత్రి 8:24 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:46 - 5:30
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:38 - 12:22
అమృతకాలం: రాత్రి 7:58 - 9:35
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 10:42 - 12:12
యమగండం: సాయంత్రం 3:00 - 4:30
గుళికా: ఉదయం 7:44 - 9:13
దుర్ముహూర్తం: ఉదయం 8:05 -8:54,
మధ్యాహ్నం 12:22 - 1:10
వర్జ్యం: మధ్యాహ్నం 2:30 - 4:12

# కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

-భాషా సంస్కృతి శాఖ సంచాలకునికి మహిళా కళాబృందం వినతిపత్రం




**హుస్నాబాద్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతి శాఖ నూతన సంచాలకునిగా నియమితులైన ఏనుగు నరసింహారెడ్డి గారిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళా కోలాట, డప్పు, బోనాల కళాకారులు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. తాళ్ల పెల్లి వెంకటలక్ష్మి సంధ్య ఆధ్వర్యంలో మహిళా కళాబృందం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా కళాకారులు రాష్ట్ర ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. బతుకమ్మ, బోనాల వంటి రాష్ట్ర పండుగల సందర్భంగా కళా ప్రదర్శనల కోసం తమ బృందాలకు అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారంలో కళాకారులను భాగస్వాములుగా మార్చాలని వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో వలస సుభాష్ చంద్రబోస్ (రాష్ట్ర గవర్నర్ గారి చేతి నుండి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత), మల్యాల కొమరయ్య, బూడిద అనసూర్య, చిలక రజిత, కందుకూరి లలిత, బూడిదీ రాజేశ్వరి, బూడిదీ శ్యామల, నిర్మల, సుశీల, ఎల్లమ్మ, పద్మ తదితర మహిళా కళాకారులు పాల్గొన్నారు.కళాకారుల హక్కులను పరిరక్షిస్తూ, వారి సేవలకు గుర్తింపు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు ఆకాంక్షించారు.

# మాజీ కార్పొరేటర్ అనిత యాదగిరికి డబుల్ బెడ్రూం లబ్ధిదారుల దీపావళి శుభాకాంక్షలు



**బోడుప్పల్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్‌లో డబుల్ బెడ్రూం లబ్ధిదారులు మాజీ కార్పొరేటర్ అనిత యాదగిరిని కలిసి శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెను కలవడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజల ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ అలా కొనసాగాలని, అమ్మవారి కరుణతో అందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు. డబుల్ బెడ్రూం లబ్ధిదారుల సంఘం అధ్యక్షుడు చిప్పల శ్రీధర్ మాట్లాడుతూ, “రెండు సంవత్సరాల క్రితం మౌలిక వసతుల లోపంతో అంధకారంలో ఉన్న ప్రాంతం, అనిత ప్రత్యేక శ్రద్ధతో 90 శాతం అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యాయి. 74 ప్లాట్ల కుటుంబాలు సంతోషంగా జీవిస్తున్నాయి” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గోపురాములు, ప్రధాన కార్యదర్శి తుక్కోజి అమరేందర్, గౌరవ అధ్యక్షుడు అన్నందాసు బిక్షపతి, బ్లాక్ ఇంచార్జ్ గౌరిగే సంతోష్ కుమార్, నాగేంద్ర చౌదరి, మహిళా లబ్ధిదారులు ఎదుల రేణుక, పల్లె మంగమ్మ, కోకిల రాణి, తుక్కోజి మమత తదితరులు పాల్గొన్నారు.


# రాజీవ్ నగర్‌లో పార్కు స్థల కేటాయింపుకు వినతిపత్రం



**బోడుప్పల్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్‌లోని 63/1 రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ వెనుక ఉన్న ఖాళీ స్థలాన్ని పార్కు కోసం కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దానగాళ్ల యాదగిరి మున్సిపల్ కమిషనర్ శైలజకు వినతిపత్రం అందించారు. రాజీవ్ నగర్, దేవేందర్ నగర్-1, దేవేందర్ నగర్-2, గౌతమ్ నగర్, అంబేద్కర్ నగర్ వంటి కాలనీల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పార్కు ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్తులో కబ్జా ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయవచ్చని ఆయన పేర్కొన్నారు.కమిషనర్ శైలజ సానుకూలంగా స్పందిస్తూ పై అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరలో పార్కు అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం డివిజన్ ప్రజలతో కలిసి కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, డబుల్ బెడ్ రూమ్ సంఘం అధ్యక్షుడు చిప్పల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తుక్కోజి అమరేందర్, గౌరవ అధ్యక్షుడు అన్నం దాసు బిక్షపతి, సలహాదారులు కుమారస్వామి రాజగోపాల్ నాయుడు, సతీష్ కుమార్, నాగేంద్ర చౌదరి, మహిళా నాయకులు ఎదుల రేణుక, పల్లె మంగమ్మ, కోకిల రాణి, తుక్కోజి మమత తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమీషనర్ గౌష్ ఆలం


**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, స్టేషన్ పరిసరాలను, స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను సమీక్షించారు. స్టేషన్‌లో హాజరైన సిబ్బందితో మాట్లాడి, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్‌లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు.తెలంగాణ పోలీస్ శాఖ వినియోగిస్తున్న సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్, ఈ-సమన్లు, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్, సీడీఆర్, ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి సాంకేతిక అప్లికేషన్లపై పూర్తి అవగాహన కలిగి,



వాటిని రోజువారీ విధుల్లో వినియోగించాలని అధికారులను ఆదేశించారు.ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టితో విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, గ్రామాల వారీగా పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. విధుల్లో చేరిన కొత్త కానిస్టేబుళ్లు సీనియర్ల ద్వారా రికార్డు నిర్వహణ, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను నేర్చుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన అత్యవసరమని పేర్కొన్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను గమనిస్తూ, ప్రతి నెలా తాజా సమాచారం సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యాచారంలో ఘనంగా జరిగిన దామోదర హారతి కార్యక్రమం





**యాచారం, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాల్ హరేకృష్ణ ప్రచారకేంద్రంలో ప్రొద్దుటూరి దేవేందర్ నాద్ దాస్ ఆధ్వర్యంలో శ్రీ గోవర్ధన పూజ, కార్తీక దామోదర దీపోత్సవం వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధమాన సినీ హీరో, దర్శకుడు తల్లాడ సాయికృష్ణ పాల్గొని స్వామివారి పూజలో పాల్గొన్నారు.ప్రచారకేంద్రంలో భక్తి కీర్తనలు, హారతులు కన్నుల పండుగగా సాగాయి. ఈ సందర్భంగా దేవేందర్ నాద్ దాస్ మాట్లాడుతూ, “ఇంద్రుడి ఆగ్రహం నుంచి



బృందావన వాసులను రక్షించేందుకు కృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన సంఘటన భగవంతుని అపారమైన కరుణకు ప్రతీక” అని తెలిపారు. గోవర్ధనగిరిని ఆరాధించిన వారికి ఆరోగ్యం, సంపద, శాంతి, శ్రేయస్సు కలుగుతుందని పేర్కొన్నారు.కుల, మత, వర్ణ, ప్రాంత భేదాలు లేకుండా హరినామ సంకీర్తన ద్వారా కృష్ణుడి దివ్యకరుణ అందరికీ లభ్యమవుతుందని వివరించారు. కార్తీక దామోదర దీపోత్సవంలో భాగంగా భక్తులు నెయ్యితో దీపాలు వెలిగించి, యశోదా దామోదరునికి హారతులు సమర్పించారు. “దామోదరాష్టకం” శ్లోకాలతో వాతావరణం భక్తిరసమయంగా మారింది. మాల్ గ్రామానికి చెందిన ఇస్కాన్ భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక రవాణా



**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గర్రెపల్లి గ్రామం, సుల్తానాబాద్ మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ం పిట్టల తిరుపతి, మద్దెల శ్రవణ్ కుమార్ ం అనుమతి లేకుండా చేగుర్తి నుండి ఇసుకను ట్రాక్టర్లలో రవాణా చేస్తుండగా, బొమ్మకల్ వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు వారిని అడ్డగించారు. తనిఖీలో వారి వద్ద ఎలాంటి అధికార అనుమతులు లేకపోవడంతో, రెండు ట్రాక్టర్లను పంచనామా రాసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఇద్దరిపై కేసు నమోదు చేసి, ట్రాక్టర్లను సీజ్ చేసి కోర్టుకు పంపించారు. నిందితులను కూడా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు పోలీసులు తెలిపారు. ఇకపై ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, రిమాండ్‌కు తరలిస్తామని రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## జిల్లాస్థాయి జానపద నృత్యం పోటీలలో సత్తా చాటిన బోడుప్పల్ జెడ్పి విద్యార్థినులు



**బోడుప్పల్, అక్టోబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సమగ్ర శిక్ష తెలంగాణ ఎస్సీఈఆర్టీ నిర్వహించిన జిల్లా స్థాయి జానపద నృత్యం పోటీలలో మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోడుప్పల్ విద్యార్థినిలు సత్తా చాటారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు కుమారి ఎ.అఖిల మరియు కుమారి పూజ పదవ తరగతి విద్యార్థినిలు జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి పొందినారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ టీచర్ శ్రీమతి టీ.జ్యోతి, ప్రధానోపాధ్యాయులు బి.రవికుమార్ ఉపాధ్యాయుని మరియు ఉపాధ్యాయులు కే.శ్రీదేవి, జి.అశోక్ కుమార్, శ్రీరాం ప్రసాద్, పి.వెంకటేశ్వర్, విద్యాసాగర్, అనిల్ కుమార్, హనుమంతు, అంజనేయ నాయక్, ప్రేమ్ కుమార్, మార్టిన్, సరస్వతి, భాగ్యలక్ష్మి, మాధురి, నలిని, సత్యవతి, హాశ్లీ సంధ్య, మంజు, సునీత తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలి:

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**గన్నేరువరం, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా సాగేలా చూడాల్సిన బాధ్యత కేంద్రాల నిర్వాహకులపై ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, చీమలకుంటపల్లి, జంగపల్లి, హన్మాజీపల్లె, గోపాలపూర్, మాదాపూర్, గన్నేరువరం గ్రామాల్లో ఐకేపీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించాలనీ, సంబంధిత అధికారులు కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరి ధాన్యాన్ని దళారులకు కాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జె. కిరణ్మయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, లింగాల మల్లారెడ్డి, చిట్టి ఆనంద్ రెడ్డి, మాతంగి అనిల్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# గో రక్షకులపై దాడి

### ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ: బిజెపి నేతలు



**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గోమాత రక్షణ కోసం కృషి చేస్తున్న గో భక్తులపై దాడి జరగడం హేహమైన చర్యగా, ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా నిలుస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. నాగేంద్రం గౌడ్ అన్నారు. గురువారం స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, హోం శాఖకు పూర్తి స్థాయి మంత్రి లేకపోవడం వల్ల గన్ కల్చర్ పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రౌడీ షీటర్లు పోలీసులపైనే దాడులకు పాల్పడుతున్నారని, ఎంఐఎం ఆగడాలు ప్రభుత్వ అండతో మితిమీరుతున్నాయని విమర్శించారు. గో రక్షకుడైన సోనీ సింగ్‌పై దాడికి పాల్పడిన ఇబ్రహీం, అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్, సీనియర్ నేత జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్న ఈ సమావేశంలో, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును శాంతియుతంగా డీజీపీని కలవడానికి వెళ్లిన సమయంలో అరెస్టు చేయడం దారుణమని ఖండించారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు బిజెపి నేతలు తెలిపారు.

# డ్రగ్స్ నిర్మూలనకు అందరూ ముందుకు రావాలి: కలెక్టర్ పమేలా



**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నషా ముక్త్ భారత్ అభియాన్‌కు ఐదేళ్లు పూర్తైన సందర్భంగా కరీంనగర్ జిల్లాలో మహిళలు, విద్యార్థుల కోసం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కరీంనగర్ క్లబ్ వద్ద రంగవల్లుల పోటీలు ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ పోటీలను పరిశీలించి, “డ్రగ్స్ వల్ల యువత జీవితాలు అంధకారంలోకి నెట్టబడుతున్నాయి. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అందరూ సహకరించాలి” అని పేర్కొన్నారు. రంగోలీ, వాల్ పెయింటింగ్, అవగాహన సదస్సుల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. 27 మంది మహిళలు వేసిన రంగవల్లులు సందేశాత్మకంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిడిపిఓలు సబిత, నర్సింగరాణి, సుగుణ, శ్రీలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తిరుపతి, ఎన్ఎంబిఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి, మర్రి రాజేందర్ పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమం, స్వాధార్ హోమ్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి



**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం మరియు స్వాధార్ హోమ్‌ను సందర్శించారు. వృద్ధులు, వికలాంగులతో ముచ్చటించిన ఆయన, విద్యార్థి దశలో లైంగిక వేధింపులు ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా మిత్రులకు తప్పకుండా తెలియజేయాలని సూచించారు. చెడు అలవాట్లకు లోనవకుండా చదువుపై ఆసక్తి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఆహార నిల్వ గదులను తనిఖీ చేసిన జడ్జి, పరిశుభ్రత పాటించాలని సూచించారు. న్యాయపరమైన అవసరాల కోసం ఎప్పుడైనా సంప్రదించవచ్చని నిర్వాహకులకు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం విక్రయానికి ప్రభుత్వ కేంద్రాలే వేదిక: కలెక్టర్ పమేలా



**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. రామడుగు మండలం వెదిర రైతు వేదికలో టీ-సెర్ఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏ గ్రేడ్ వరికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధరతో పాటు సన్న రకాలకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తామని తెలిపారు. తక్కువ ధరకు వ్యాపారులకు అమ్మకుండా, ప్రభుత్వ కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. తాగునీరు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, గన్ని సంచులు వంటి వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి అన్ని వసతులు కల్పిస్తుందని, సన్న రకం వడ్లకు ప్రోత్సాహంగా బోనస్ అందిస్తుందని వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల దండమూడి ఎంక్లేవ్‌లో సీసీ కెమెరాల ప్రారంభం



**జీడిమెట్ల, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
132వ డివిజన్ దండమూడి ఎంక్లేవ్‌లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ సాధ్యమవుతుంది. భద్రత పెరుగుతుంది. సమష్టిగా పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్, సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి పుప్పాల నాగరాజు, సభ్యులు ఇంద్రా రెడ్డి, సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌తో భేటీ అయిన రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శేరిలింగంపల్లి యువ నేత, భారాస సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్‌ను తాడేపల్లిలో కలిశారు. రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేయనున్నట్లు జగన్‌కు తెలియజేశారు. స్పందించిన జగన్, “నేనున్నాను” అంటూ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఇద్దరూ తాజా రాజకీయాలు, శేరిలింగంపల్లి పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. సేవా కార్యక్రమాలపై జగన్ ప్రశంసలు గుప్పించగా, రవీందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షల సందర్భంగా జగన్ స్వీట్ తినిపించారు. కేసీఆర్, కేటీఆర్ యోగక్షేమాల గురించి జగన్ ఆసక్తిగా తెలుసుకున్నారు. “తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రాలో జగన్ అధికారంలోకి రావడం ఖాయం. వీరిద్దరిని ఆపడం ఎవరి తరం కాదు” అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. “రానున్నది 2.0 సర్కార్” అని పేర్కొన్నారు.

# శాతవాహనలో ప్రశాంత వాతావరణంలో లా పరీక్షలు



**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శాతవాహన విశ్వవిద్యాలయంలో అక్టోబర్ 17 నుండి ఎల్ఎల్బీ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆర్ట్స్ కళాశాలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా, పారదర్శకంగా జరుగుతున్నాయని, ఫలితాల మూల్యాంకనాన్ని త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో విడుదల చేస్తామని తెలిపారు. తనిఖీలో రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవి కుమార్, ఓఎస్డీ డా. హరికాంత్ పాల్గొన్నారు. నకలు ప్రయత్నించిన నలుగురు విద్యార్థులను డెబార్ చేయాలని ఆదేశించారు.

## ఘనంగా ఎలిగేడు లో ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు.



**ఎలిగేడు, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల కేంద్రంలో సినీ హీరో ప్రభాస్ పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభాస్ సినిమా హీరో గానే కాకుండా సమాజ సేవలో పాత్ర పోషిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కప్పల ప్రవీణ్ కుమార్, చదల శ్రావణ్, తాటి పెల్లి సాయి తేజ, మల్లేష్, జానీ, అనిల్, పూజలు, నంబయ్య, సుమన్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల చరవాణి నంబర్లు అప్డేట్ చేయాలి

## రాష్ట్ర వ్యవసాయ,పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ బి. గోపి చెప్పారు.

**నల్లగొండ,అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గురువారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, చౌడంపల్లి వద్ద ఉన్న వరమహాలక్ష్మి జిన్నింగ్ మిల్లును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీతో కలిసి సందర్శించారు. నల్గొండ జిల్లాలో ఈ వానాకాలం పత్తి ఉత్పత్తి, జిన్నింగ్ మిల్లులు, అమ్మకాలు, తదితర విషయాలను ముందుగా వ్యవసాయ శాఖ జిల్లా అధికారులతో అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల పత్తి రైతులు ఉన్నారని,నల్గొండ జిల్లాలో 2.77 లక్షల మంది పత్తి రైతులున్నట్లు సమాచారం ఉందని డైరెక్టర్ తెలిపారు. అయితే పత్తి అమ్మకాలకు ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉన్నందున తప్పనిసరిగా పత్తి రైతుల చరవాణి నంబర్లు అప్డేట్ చేయాల్సి ఉందని అన్నారు. జిల్లా లోని పత్తి రైతుల మొబైల్ నెంబర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని చెప్పారు. అలాగే జిన్నింగ్ మిల్లులు డాష్ బోర్డు నిర్వహించాలని, రోజు వారిగా ఎంతమంది



రైతులు పత్తిని మిల్లులకు తీసుకొస్తున్న వివరాలు, అలాగే రాబోయే వారం రోజుల్లో మిల్లులకు వచ్చే పత్తి రైతుల వివరాలన్నిటిని నమోదు చేయాలన్నారు. చరవాణి అప్డేట్ చేసిన రైతు ఆధార్ వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలన్నింటిని ఆటోమేటిక్ గా సాఫ్ట్ వేర్ లో అప్డేట్ అయ్యే విధంగా సీసీఐ సాఫ్ట్ వేర్ ను రూపొందించడం జరిగిందని, అందువల్ల పత్తి రైతుల వివరాలన్నీ అప్డేట్ చేయాలని చెప్పారు. అలాగే వ్యవసాయ శాఖ తరపున ఒక వ్యవసాయ అధికారిని అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద నియమించాలని, ఏదైనా కారణం చేత మిల్లుకు పత్తి వచ్చిన రోజు కొనుగోలు చేయనట్లయితే మరుసటి రోజు లేదా రెండవ రోజు రైతు అక్కడే ఉండి అమ్ముకునేందుకు వీలుగా వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు . ఈ సందర్భంగా ఆయన వరమహాలక్ష్మి కాటన్ మిల్లుకు పత్తి తీసుకువచ్చిన రైతులతో ముఖాముఖి మాట్లాడారు. తేమ, నాణ్యత పరిశీలించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రైతులు నాణ్యత ప్రమాణాలతో పత్తిని మిల్లులకు తీసుకురావాలని, నాణ్యత ప్రమాణాల విషయమై సిసిఐ లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు .

# రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక



**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-14 & 17 బాస్కెట్బాల్ పోటీలకు అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలోని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, "క్రీడలు విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడమే కాక, ఖ్యాతిని తెచ్చిపెడతాయి" అని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో అర్హత పరీక్షల ద్వారా ఎంపిక చేసి, శిక్షణతో విద్యార్థులను పోటీలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కరీంనగర్ జోనల్ అండర్-17 విభాగంలో బి. సిద్ధార్థ, బీ. రణధీర్, టీ. ముగ్ధ, ఎస్. జస్టిన్ ఎంపిక కాగా, జగిత్యాల జోనల్ అండర్-14 విభాగంలో సిహెచ్. రియాన్ష్, టి. సాయి అక్షిత్, పి. సహస్ర, బి. మృనాలి, విధాత్రి, జి. సంకృతి ఎంపికయ్యారు.విజేతలకు పుష్పగుచ్చాలు అందజేసి, రాష్ట్రస్థాయిలోనూ మెరిసి జాతీయ స్థాయికి చేరాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరవీరుల వారోత్సవాల్లో ఓపెన్ హౌస్

### విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన



**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, "విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ, విధుల్లో ఉపయోగించే పరికరాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం" అని తెలిపారు. డాగ్ స్క్వాడ్, ఆయుధాలు, స్మోక్ గన్, బాంబు నిర్వీర్య పరికరాలు, కమాండ్ కంట్రోల్ వాహనం, వజ్ర వాహనం వంటి పరికరాలను ప్రదర్శించారు. షీ టీం, సైబర్ క్రైమ్, యాంటీ నార్కోటిక్ సెల్, ట్రాఫిక్ విభాగాల స్టాల్స్ ఏర్పాటు చేసి, నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. అక్టోబర్ 31 వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నామని, ప్రజలు, విద్యార్థులు పాల్గొనాలని కమీషనర్ కోరారు.


# సమయపాలన పాటించని వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి: డివైఎఫ్ఐ



**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమయపాలన పాటించని వైద్య సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు డి. నరేష్, ఉపాధ్యక్షుడు లక్పతి నాయక్, నాయకులు శివ దేవిలాల్ తదితరులు కలిసి వైద్యాధికారి వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, "ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సిన నిబంధనలను వైద్యులు ఉల్లంఘిస్తున్నారు. రిజిస్టర్లో సంతకాలు పెట్టి జీతాలు తీసుకుంటూ ప్రజలకు వైద్యం అందించకుండా వ్యవహరిస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వైద్యులను గుర్తించి తక్షణమే విధుల నుంచి తొలగించి సస్పెండ్ చేయాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో త్రాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అవసరమైతే ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సూచించారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి గ్రామీణ ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నేతలు కోరారు.

# కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ

### ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు లక్ష్యం: సుడా చైర్మన్



**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొత్తపల్లి హవేలీలో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. మొత్తం 181 ఇళ్లు మంజూరైన నేపథ్యంలో, మొదటిగా 15 ఇళ్లకు భూమిపూజ చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. చివరి లబ్ధిదారుని వరకు ఇళ్లు మంజూరు చేస్తాం" అని స్పష్టం చేశారు. మిగిలిన లబ్ధిదారుల జాబితాను వెంటనే సిద్ధం చేసి సంబంధిత పత్రాలు సమర్పించాలని స్థానిక నాయకులకు సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు అబ్దుల్ అలీ, నర్సయ్య, గడ్డం శ్రీనివాస్, దుబ్బసి కుమార్, చిల్క హనుమత్ రెడ్డి, ఎర్రం కనకరెడ్డి, యస్వడా రాజు, జేరిపోతుల వాసు, కుతటి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి, బూసా వీరు, గున్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నేత రాజేందర్ రావు

**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో చైర్మన్ సత్తు మల్లేష్‌ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తు మల్లేష్, రాజేందర్ రావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.పలు అంశాలపై చర్చ జరిగిన ఈ సమావేశంలో, కాంగ్రెస్ నాయకుడు అనంతుల రమేష్ కూడా పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రికి ఆహ్వానం అందజేసిన మామిడి నర్సింగ్ రావు

**జూబ్లీహిల్స్,అక్టోబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ మాజీ కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ మెంబర్ మామిడి లక్ష్మీబాయి మరియు ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘాల చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి నర్సింగ్ రావు దంపతుల కుమారుడు మామిడి అరవింద్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.



# అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

### -ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.



**దేవరకొండ అక్టోబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామం విటినగర్లో కొలువైన శబరికొండ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన మహా పాదయాత్ర పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ భక్తులతో, నాయకులతో కలిసిపాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్రమైన ఈ కార్తీక మాసంలో అయ్యప్ప భక్తులు ధరించే స్వామి మాలలు ఎంతో పవిత్రతను చాటుకుంటారని అన్నారు. అయ్యప్ప మాల ధరించి శబరిమల వరకు పాదయాత్రగా వెళ్ళే భక్తులను మస్ఫూర్తిగా అభినందించారు.ఈయొక్క పూజా కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు - సంజీవ రెడ్డి, చింతపల్లి మండలం మాజీ ఎంపీపీ కొండూరు భవాని - పవన్ కుమార్, మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, మండల మాజీ వైస్ ఎంపీపీ యాది గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురు స్వాములు మరియు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నారు

### జామియత్- ఉలేమా- హింద్ జిల్లా అధ్యక్షులు: మౌలానా ఎహేసాన్ సాబ్.



**నల్లగొండ,అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అధికారం వచ్చాక, మంత్రివర్గ పదవులు, నామినేట్ పదవులు ముస్లిం నాయకులకు ఎందుకు కల్పించలేదని ఉలేమాలు అసహనం వ్యక్తం చేశారు ఇకనైనా మీరు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాని కోరగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి పలు విషయాలు ముస్లిం స్థితిగతులపై దాదాపు రెండు గంటలకు పైగా దారుల్ఉలూం లో చర్చలు జరిపారు ఉలేమాలు ప్రస్తావించిన అన్ని విషయాలు సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, ముస్లిం మాజీ కౌన్సిలర్లు ఇబ్రహీం, సమద్ ,ఆమేర్, నాయకులు తదితరులు వారి వెంట ఉన్నారు.

# తోబుట్టువుల ప్రేమకు ప్రతీక భగిని హస్త భోజనం

### - తాటిపల్లి రమేష్ బాబు

**ఎలిగేడు, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తోబుట్టువుల మధ్య ప్రేమ, ఆప్యాయతకు ప్రతీకగా భగిని హస్త భోజనంను జరుపుకోవడం ఆనందదాయకమని ఎలిగేడు సింగిల్ విండో డైరెక్టర్ తాటిపల్లి రమేష్ బాబు పేర్కొన్నారు. గురువారం యమ తిథి సందర్భంగా ఆయన తన సోదరి గృహంలో భగిని హస్త భోజనం అనంతరం మాట్లాడారు.'దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటారు. ఐదు రోజుల పాటు జరిగే దీపావళి ఉత్సవాల్లో అన్నాచెల్లెళ్ల పండుగగా భగిని హస్త భోజనం ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ఇది సోదర -సోదరి మధ్య ఉన్న బంధానికి, ప్రేమకు, పరస్పర గౌరవానికి నిదర్శనం" అని రమేష్ బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల మధ్య సాన్నిహిత్యం, సాంప్రదాయ విలువలు, సంస్కృతిని నిలబెట్టేలా భగిని హస్త భోజనం జరుపుకోవడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



# రైతు సంక్షేమమే లక్ష్యంగా ఉమ్మడి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం





**కరీంనగర్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉమ్మడి జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మద్దతు ధర పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పాలకులు సన్న వడ్లకు బోనస్ ఇవ్వని తీరును విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తూ, సన్న రకాలకు అదనంగా రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ధాన్యం తరలించాలని సూచించారు. పంటల మార్పిడి వల్ల భూమి సారవంతం




అవుతుందని, రైతులు ఆ దిశగా దృష్టి సారించాలని సూచించారు. కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ వేణు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 14 శాతం తేమతో మొక్కజొన్నకు రూ.2400 మద్దతు ధర కల్పించామని తెలిపారు. రైతులు తేమ శాతం నియంత్రణతో ధాన్యం తరలించాలని సూచించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పాలకుల తరుగు విధానాలను తాము పూర్తిగా తొలగించామని గుర్తు చేశారు. వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, దాదాపు 240 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర కల్పించామని, సన్న రకానికి అదనంగా రూ.500 బోనస్ అందిస్తామని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు, తాగునీరు వంటి వసతులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వంలో మహిళల కోసం 'ఇందిర మహిళా శక్తి' పథకం అమలవుతోందని, రైస్ మిల్లుల స్థాపనకు మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వేణు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇష్టపడి చదవాలి

## టిఎస్ఎస్ఓ నేత శ్రీకాంత్

**మహేశ్వరం, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని పెద్దపులి నాగారం గ్రామ హై స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకంపై వచ్చిన సమస్యలపై తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టిఎస్ఎస్ఓ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిక్కిరి శ్రీకాంత్ స్పందించారు. టిఎస్ఎస్ఓ వ్యవస్థాపకులు లక్ష్మీనివాస్ ఆదేశాల మేరకు, ఉదయం ఫోన్ వచ్చిన వెంటనే స్పందించి హై స్కూల్‌ను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన శ్రీకాంత్, కొంతమంది అబ్బాయిలు పేపర్ ప్లేట్లలో భోజనం చేస్తుండగా, అమ్మాయిలు ఇంటి నుండి భోజనం తెచ్చుకుంటున్నారని గుర్తించారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య గౌడ్‌ను ప్రశ్నించగా, విద్యార్థులకు ఎన్నిసార్లు చెప్పినా వారు వినడం లేదని, అబ్బాయిలు పేపర్ ప్లేట్లు తెచ్చుకుంటున్నారని, అమ్మాయిలు ఇంటి





భోజనాన్ని స్కూల్‌కు తీసుకువస్తున్నారని వివరించారు. అయితే ఆరవ, ఏడవ తరగతుల విద్యార్థులు మాత్రం చక్కగా భోజనం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల్లో చైతన్యం నింపేందుకు శ్రీకాంత్ పదవ తరగతి విద్యార్థుల్లో ఐదు మంది అబ్బాయిలు, ఐదు మంది అమ్మాయిలను స్టేజ్‌పైకి పిలిచి, స్కూల్లోనే ప్లేట్లు, గ్లాసులతో భోజనం చేయాలని కమిటీ ఏర్పాటు చేశారు. విద్యార్థులు వెంటనే స్పందించి, రేపటి నుండే స్కూల్లోనే భోజనం చేస్తామని హామీ ఇచ్చారు. వంటల నాణ్యతపై కూడా కమిటీ బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'మన స్కూల్‌ను మనమే బాగుపరచుకోవాలి. ఎవరో చేస్తారని ఎదురు చూడకుండా, సమస్యలను పరిష్కరించాలి" అని శ్రీకాంత్ విద్యార్థులకు సందేశం ఇచ్చారు. వంటవారిని కూడా ప్రశ్నిస్తూ, భోజనం నాణ్యంగా ఉంటే విద్యార్థులు బయట నుంచి తెచ్చుకునే అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఇలాంటి సమస్యలు మళ్లీ టిఎస్ఎస్ఓ దృష్టికి వస్తే, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి ప్రజల దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని హెచ్చరించారు.

# గోరక్షకుడిపై కాల్పుల పై బీజేపీ నిరసన

**కరీంనగర్, అక్టోబర్ 22 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గోరక్షకుడైన సోను (ప్రశాంత్)పై ఎంఐఎం దుండగులు తుపాకీతో జరిపిన కాల్పులను తీవ్రంగా ఖండిస్తూ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ కరీంనగర్ బీజేపీ శ్రేణులు తెలంగాణ చౌక్‌లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, "రాష్ట్రంలో గన్ కల్చర్‌ను ప్రోత్సహిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. రౌడీ షీటర్లకు లైసెన్సులు ఇచ్చి, గుండాయిజానికి అండగా నిలుస్తోంది. గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిని అడ్డుకున్న గోరక్షకుడిపై కాల్పులు జరగడం హిందూ ధర్మంపై దాడిగా పరిగణించాలి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఐఎం గుండాల అరాచకాలు, అక్రమ గోమాంస రవాణా, మాఫియా దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా



మారిందని ఆయన విమర్శించారు. "చట్టాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం నేరస్తులను రక్షిస్తోంది. కాల్పులు జరిపిన వ్యక్తి ఓల్డ్ సిటీకి చెందిన ఇబ్రహీం అని తెలిసినా ప్రభుత్వం మౌనం వహిస్తోంది. ఇది ఎంఐఎం -కాంగ్రెస్ మధ్య ఉన్న రాజకీయ స్నేహానికి నిదర్శనం" అని అన్నారు. గోరక్షకుడిపై కాల్పులు జరిపిన దుండగుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, రాష్ట్ర డీజీపీని కలవడానికి వెళ్లిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, గుగ్గిలపు రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, కొట్టే మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, దండు కొమురయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, రాపర్తి ప్రసాద్, అనుప్, లెక్కల వేణుగోపాల్, మహిళా నాయకురాలు మామిడి చైతన్య, గాజుల స్వప్న, నాయకులు లడ్డు ముందడ, రాజు, సురేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్మరణలో పోలీస్ శాఖ మెగా రక్తదాన శిబిరం












**అమ్రాబాద్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమ్రాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రజల సంరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. అమ్రాబాద్ పోలీస్ సర్కిల్ మరియు అచ్చంపేట లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ సిబ్బంది, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా సీఐ బీ. శంకర్ నాయక్, ఎస్ఐ గిరి మనోహన్ రెడ్డి, ఎస్ఐ కే. జయన్న, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గోపిశెట్టి నాగేశ్వరరావు, బోడ శివకుమార్ తదితరులు రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ప్రతినిధులు మాట్లాడుతూ, "అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాక, వారి సేవలను కొనసాగించే విధంగా ప్రజల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించటం పోలీస్ శాఖ ధ్యేయం" అని పేర్కొన్నారు.

# రాచకొండ కాల్పుల ఘటనపై బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆగ్రహం

**హుస్నాబాద్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో గోశాల నిర్వాహక ప్రతినిధి సోనూ సింగ్‌పై జరిగిన కాల్పుల ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ, "రాష్ట్రంలో చట్టవ్యవస్థ కూలిపోయింది. నేరస్తులు తుపాకీలు ఊపుతున్నారంటే అది ప్రభుత్వ



వైఫల్యం. సోనూ సింగ్‌పై దాడి హీనకృత చర్య. మేము ఎంఐఎం గుండాలకు దీటుగా సమాధానం ఇస్తాం. బీజేపీ వెనక్కి తగ్గదు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతోందని, మతపరమైన ద్వేషం పేరుతో శాంతి భద్రతలను భ్రష్టు పట్టించే కుట్రలు సాగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "బీజేపీ వీటిని మౌనంగా చూస్తూ ఉండదు. సోనూ సింగ్‌పై దాడి చేసిన వారిని వెంటనే పట్టుకుని కఠిన శిక్షలు విధించాలి. ప్రజల రక్షణ ప్రభుత్వ ధర్మం. కానీ ఆ బాధ్యత నిర్వర్తించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు" అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, "ధర్మాన్ని కాపాడడం, దౌర్జన్యాలను ఎదుర్కోవడం బీజేపీ కర్తవ్యం. సోనూ సింగ్‌పై దాడి అంటే గోమాత, గోశాలపై దాడి చేసినట్టే. ఆ హింసా శక్తులకు బీజేపీ భయపడదు. ప్రతి బీజేపీ కార్యకర్త దేశభక్తితో నిండిన సింహం" అని హెచ్చరించారు.

# "నెరచరిత్ర వీడండి"

## ఎస్సై బి. నరేష్ సూచన

**తెలకపల్లి, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలకపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఎస్సై బి. నరేష్ ఆధ్వర్యంలో నేరచరిత్ర కలిగిన 34 మందిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. క్షణికావేశంలో తెలిసో తెలియక చేసిన పనుల వల్ల జీవితాన్ని జైలు పాలు చేసుకోవద్దని, ఇకపై నేరపూరిత చర్యలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ, "బెదిరింపులు, అక్రమాలు, దోపిడీలు, హింసాత్మక చర్యలకు పాల్పడితే పీడీ





యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠినమైన శిక్షలు పడేలా పోలీస్ వ్యవస్థ కృషి చేస్తోంది. తీరు మార్చుకోకపోతే ప్రతి క్షణం గమనించే పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుంది" అని హెచ్చరించారు. అసాంఘిక శక్తులకు అవకాశం ఇవ్వకుండా, సమాజంలో శాంతి భద్రతలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు చట్టపరమైన అవగాహన కల్పించారు.

# గోమాత రక్షణపై మాట్లాడితేనే కేసులు

### కాంగ్రెస్ ప్రభుత్వంపై భాజపా నేత నరేందర్ రెడ్డి ఆగ్రహం



**రంగారెడ్డి, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణలో గోమాత రక్షణ గురించి మాట్లాడితేనే కేసులు నమోదు చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని, ఇది ప్రజాస్వామ్యానికి అవమానమని భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.రంగారెడ్డి జిల్లాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "హిందూ భావాలను అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. గోమాత రక్షణ కోసం మాట్లాడే వారిని భయపెట్టే ప్రయత్నం జరుగుతోంది. గోరక్షకులు దేశ సంస్కృతిని కాపాడే వారే. వారిపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం కళ్లుమూసి కూర్చుంది" అని ఆవేదన వ్యక్తం చేశారుగోమాత రక్షణపై భాజపా ఎప్పటికీ వెనక్కి తగ్గదని, గోరక్షకుల భద్రత కోసం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పోరాటం కొనసాగిస్తుందని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఎల్లమ్మబండలో సాయిబాబా ఆలయంలో హారతి, అన్నసమరాధన




**హైదరాబాద్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్‌లో నిర్మితమైన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఆలయాన్ని స్థానిక కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్వయంగా నిర్మించారు.గురువారం సందర్భంగా కార్పొరేటర్ స్వయంగా హారతి కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానిక వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబా సేవలో తమ భక్తిని చాటారు.

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత హర్షణీయం-నిలవర్ధన్ రెడ్డి



**వనపర్తి, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇవాళ జరిగిన కేబినెట్ సమావేశంలో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసే నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని మీరాసిపల్లి సింగిల్ విండో డైరెక్టర్ నీలవర్ధన్ రెడ్డి తెలిపారు. 2018 పంచాయతీ రాజ్ చట్టం 21(3) ప్రకారం ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయడం ద్వారా ప్రజాసేవ పట్ల ఆసక్తి గల, నిజాయితీ గల వ్యక్తులు రాజకీయాల్లోకి రావడానికి మార్గం సుగమమవుతుందని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే చట్టాలను రూపొందించడం కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ సామాన్యుల కోసం పోరాటం చేస్తూ, ప్రజలకు అండగా నిలుస్తోందని నిలవర్ధన్ రెడ్డి అన్నారు. తాను రాజకీయ అవగాహన నేర్చుకున్నప్పటి నుంచీ కాంగ్రెస్ పార్టీకే కట్టుబడి ఉన్నానని, ప్రజాసేవ చేయడం తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో సమాజంలోని ప్రతి వర్గానికి సమన్యాయం జరుగుతుందని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

### 68 ఏళ్ల పల్ల రఘునాథ్ రెడ్డి నడకలో కొత్త ఘనత



**వనపర్తి, అక్టోబర్ 23:( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తికి చెందిన ఉత్తమ వాకర్ పల్ల రఘునాథ్ రెడ్డి (68) ఒకరోజులోనే 70,000 అడుగులు నడిచి మరో విశేష ఘనత సాధించారు. వనపర్తి నుండి ఈపినగండ్ల వరకు సుమారు 50 కిలోమీటర్ల దూరం నడిచి గమ్యాన్ని చేరుకున్నారు.నడక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం కోసం ఈ సంకల్పాన్ని చేసినట్టు ఆయన తెలిపారు. గతంలో స్పోర్ట్స్ కోటాలో అనేక సన్మానాలు పొందిన రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, "నడక అంటే నాకు ఎంతో ఇష్టం. గత లిలి20 సంవత్సరాలుగా రోజూ రెగ్యులర్ టైంలో వాకింగ్ చేస్తూ వస్తున్నాను. ఒక్కరోజు కూడా వాకింగ్ మానను," అని పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో ఆయనతో పాటు నాగేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మణ్ నాయక్, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు కూడా నడిచి, వనపర్తి నుండి ఈపినగండ్ల వరకు గమ్యం చేరారు.

# విద్యారంగ బలోపేతం, రైతు సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్న మంచిర్యాల జిల్లా



**మంచిర్యాల, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆయన, తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయుల నియామకం ద్వారా గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వైద్య సేవల నాణ్యతను పరిశీలించారు. మందుల నిల్వలు, ల్యాబ్, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు ఎల్లవేళలా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల, దాంపూర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులు నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని, నిబంధనల ప్రకారం నిర్మాణ దశల వారీగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. ఇదిలా ఉండగా, నస్పూర్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో వరి ధాన్యం కొనుగోలు సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించిన కలెక్టర్ కుమార్ దీపక్, 2025 -26 వానాకాలం వరి ధాన్యాన్ని మద్దతు ధరతో రైతుల వద్ద నుండి సేకరించేందుకు 31 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2,389, సాధారణ రకానికి 2,369 మద్దతు ధరగా నిర్ణయించబడిందని, సన్న రకానికి అదనంగా 500 బోనస్ అందిస్తామని వెల్లడించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తేమ శాతం, తప్పు, తాలు లేకుండా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. జిల్లాలో 2 లక్షల 32 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా వేయబడిందని, నవంబర్ మొదటి వారంలో కోతలు ప్రారంభమవుతాయని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల అభివృద్ధి అధికారి మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మిక తనిఖీ




**కల్వకుర్తి, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమగ్ర సమీక్ష నిర్వహించిన ఆయన, రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రతి మండలంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, పరిష్కార ప్రక్రియ, కారణాలు తదితర అంశాలపై ఆర్డీవో జనార్దన్ రెడ్డి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వెల్దండ, ఊర్కొండ, కల్వకుర్తి మండలాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వ భూములు, దేవాదాయ భూముల రికార్డులను సమీక్షించారు. భూస్వాముల వివరాలు ఖచ్చితంగా డిజిటల్ రికార్డుల్లో నమోదు చేయాలని, వివాదాస్పద భూముల వివరాలు స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూభారతి చట్టంలోని ప్రతి మాడ్యూల్‌పై రెవెన్యూ సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సాక్ష్యాధారాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. సాదాబైనమా, పీ.ఓ.టీ వంటి దరఖాస్తులపై ప్రాధాన్యతతో చర్యలు తీసుకోవాలని, రైతులు లేదా పౌరుల దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా పారదర్శకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.భూభారతి చట్టం ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశ్యం ప్రజల భూమి సమస్యలను వేగంగా, న్యాయంగా పరిష్కరించడం అని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి భూమి సంబంధిత అర్జీలు స్వీకరించి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. అధికార వ్యవస్థలో పారదర్శకత పెరిగిందని, భూమి వివాదాలు లేకుండా జిల్లా రికార్డులు సక్రమంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ జరగాలని సూచించారుభూభారతి వ్యవస్థ ప్రజలకు వేగంగా సేవలు అందించడంలో కీలకంగా మారుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అభిప్రాయపడ్డారు.

# ఘనంగా బ్లాక్ లెవల్ క్రీడల ప్రారంభోత్సవం


### యువతకు క్రీడలతో భవిష్యత్తు: కమిషనర్ మల్లికార్జున్



**హుస్నాబాద్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ పట్టణంలోని మినీ స్టేడియంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆఫ్ ఇండియా 'మేరా భారత్' -సిద్ధిపేట విభాగం, వాజ్‌పేయి యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హుస్నాబాద్ క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవల్ క్రీడాపోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ పురపాలక సంఘం కమిషనర్ మల్లికార్జున్ హాజరై క్రీడల ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రన్నింగ్, కబడ్డీ బాలికల, వాలీబాల్ పోటీలను ప్రారంభించిన కమిషనర్, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కబడ్డీ పోటీల్లో భారత్ పబ్లిక్ స్కూల్, మైనారిటీ స్కూల్ జట్లు ఫైనల్‌కు చేరగా, వాలీబాల్ పోటీల్లో మోడల్ స్కూల్ రెండు జట్లు ఫైనల్‌కు అర్హత సాధించాయి. 100 మీటర్ల పరుగులో రిస్వంత్ మొదటి స్థానం, సిద్ధార్థ్ రెండవ స్థానం, హుస్సేన్ మూడవ స్థానంలో నిలిచారు. కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఫైనల్ మ్యాచ్‌లు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు బత్తుల శంకర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ, "యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయం. పాఠశాల స్థాయిలో క్రీడలకు ప్రాధాన్యత తగ్గిపోతుండటంతో యువత శారీరక, మానసిక దృఢత్వం కోల్పోతున్నారు. అలాంటి సమయంలో వాజ్‌పేయి యూత్ అసోసియేషన్ వంటి సంస్థలు పోటీలను నిర్వహించడం శుభపరిణామం" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకోవాలని, క్రీడలతో కూడిన భవిష్యత్తు కూడా ఉన్నదని సూచించారు. ఈ కార్యక్రమంలో వాజ్‌పేయి యూత్ అసోసియేషన్ సభ్యులు, బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్, సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, బానోతు అనిల్ నాయక్, ఇటిక్యాల కుమారస్వామి, రైనా నాయక్, బొనగిరి రాజేష్, మొలుగూరి గణేష్, పీఈటీలు, ఎంపైర్లు జాల శ్రీనివాస్, ఠాకూర్ దిలీప్, మహేష్, మెస్సీ, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి నిత్యకు అండగా నిలిచిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

### 5 లక్షల రూపాయల చెక్కు అందజేత




**నల్లగొండ, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తల్లి, తండ్రి, సోదరుడిని కోల్పోయి అనాధగా మిగిలిపోయిన మాడుగులపల్లి మండలం ఆగమోత్కూరుకు చెందిన చిన్నారి నిత్యకు అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హామీ ఇచ్చారు.గురువారం ఆమె వేములపల్లి మండల కార్యాలయంలో చేపట్టిన ఆధునికీకరణ పనుల పరిశీలన నిమిత్తం వేములపల్లికి వచ్చారు. అదే సమయంలో పున్న సాంబయ్య, శివమణిలు గణేష్ నిమజ్జనం సందర్భంగా వేములపల్లి కాలువలో ప్రమాదవశాత్తు గల్లంతు కావడంతో, ఇదివరకే తల్లిని కోల్పోయిన నిత్య తండ్రి, సోదరుడిని కూడా కోల్పోయి పూర్తిగా అనాధగా మిగిలిపోయింది. విషయం తెలిసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిన్నారి నిత్యకు అండగా నిలిచే క్రమంలో వేములపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఆమెకు ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. "ధైర్యంగా ఉండాలి, బాగా చదువుకోవాలి, భవిష్యత్తు వెలుగులు నింపాలి" అంటూ ఆమెను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, వేములపల్లి తహసిల్దార్ హేమలత, మాడుగులపల్లి తహసిల్దార్ సరోజ పావని, డిప్యూటీ తహసిల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు. చిన్నారి నిత్యకు కలెక్టర్ ఇచ్చిన మానవీయ అండ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది.

# జర్నలిస్ట్ భూపతిపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగా ప్రజాసంఘాల ఆగ్రహం

**సిద్దిపేట, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** డిబిసి ఛానల్ రిపోర్టర్ దేవులపల్లి భూపతిపై జరిగిన దాడి పూర్తిగా అప్రజాస్వామికం అని, ఇది భావ ప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛను హరించే దుర్మార్గపు చర్యగా అభివర్ణిస్తూ ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టులపై భౌతిక దాడుల అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ అభిప్రాయాలు వెలువడ్డాయి. ఈ సమావేశంలో కందికట్ల నరసింహా, అంబేద్కర్ సంఘం జిల్లా కోఆర్డినేటర్ సంజీవ్, దళిత సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రం, ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు పెద్దమాతరి బాబు, టిడిపిస్ రాష్ట్ర అధ్యక్షులు బక్రీ చెప్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మరియు అతని అనుచరులు జర్నలిస్ట్ భూపతిపై చేసిన దాడి ఉద్దేశపూర్వకంగా జరిగిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు. ఒక రైతు ప్రభాకర్ రెడ్డి తన భూమి సమస్యపై జర్నలిస్టును సంప్రదించి, వార్తను ప్రసారం చేయగా, ఆ వార్తపై అభ్యంతరం వ్యక్తం చేయకుండా భౌతిక దాడికి పాల్పడటం దుర్మార్గమని పేర్కొన్నారు. మంద




పవన్ రైతును మోసం చేసి తీసుకున్న డబ్బును తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూపతికి ప్రాణాపాయం ఉన్నందున, ఆయనపై ఏదైనా జరిగితే మంద పవన్ మరియు పోలీసులే బాధ్యత వహించాలి అని హెచ్చరించారు.ఒక నెల గడిచినా టూ టౌన్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయకపోవడం, నిందితుడికి వత్తాసు పలుకుతున్నట్టుగా భావించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు అభిప్రాయపడ్డారు. దళిత జర్నలిస్టుపై పలుమార్లు హత్యాయత్నానికి పాల్పడిన మంద పవన్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డబ్బేట శ్రీనివాస్, సింగోజు మురళీకృష్ణ, సంజీవ్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, డబ్బేట ఆనంద్, రోమాల బాబూ, భిక్షపతి, మన్నె కుమార్, శివరాత్రి శ్రీనివాస్, కెమ్మసారం అశోక్, లింగాల బాబు, రజనీకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయి సమీక్ష

**సిద్దిపేట, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురువారం కొండపాక మండలంలోని దుద్దేడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నం, పెసరపప్పు, బీరకాయ టమాటా పప్పు కలిపిన కూర, పచ్చిపులుసు వండినందుకు వంట సిబ్బందిపై తీవ్రంగా స్పందించారు. వంట సిబ్బంది రాలేదని, పచ్చిపులుసు వండినట్లు ప్రిన్సిపల్ వివరణ ఇచ్చినప్పటికీ, "ఒక్క రోజు వంట చేశాం" అనే సాకులు అంగీకరించబోమని, కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలి అని కలెక్టర్ హెచ్చరించారు. పచ్చిపులుసును తొలగించి కూరతో మాత్రమే విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఫుడ్ చెకింగ్ టీచర్ విద్యార్థుల హాజరు ప్రకారం కొలతలు పాటిస్తూ, రుచికరంగా వంట చేయాలని ఆదేశించారు. మెనూ ఉల్లంఘనపై



డీఈఓకి ఫోన్ ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం దుద్దేడ ఆరోగ్య ఉపకేంద్రంను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, ఏఎన్ఎం స్వరూప రాణి, ఎంఎల్ఎచ్‌పి బి. సంధ్య గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టర్‌లో గైర్హాజరు నమోదు చేసి జీతం కోత విధించాలని, సమయపాలన పాటించాలని, అన్ని రిజిస్టర్లు నిబంధనల ప్రకారం నిర్వహించాలని డీఎంఅండ్‌హెచ్‌ఓకి ఆదేశించారు. హెల్త్ సూపర్వైజర్, ఆశా వర్కర్లు తమ విధులను నిబద్ధతతో నిర్వహించాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం బీపీ తనిఖీ కూడా చేశారు.చేర్యాల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, పాడి క్లీనర్, తేమ కొలత యంత్రాలు, కాంటలు, టార్పాలిన్ కవర్లు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. తేమ శాతం వచ్చినప్పటికీ గత పది రోజులుగా కొనుగోలు జరగలేదని రైతుల విజ్ఞప్తిపై స్పందించిన ఆమె, వడ్లు క్లీనింగ్ చేసి వెంటనే గన్నిలలో నింపి లోడ్ చేయాలని తహసిల్దార్, సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా, విధుల్లో నిర్లక్ష్యం లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని స్పష్టం చేశారు. అంతేకాక, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను కూడా పరిశీలించిన కలెక్టర్, తేమశాతం తనిఖీ చేసి, ఎండాక క్లీనింగ్ చేసి వెంటనే లోడ్ చేయాలని సెంటర్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ అవగాహన శిబిరం

**సిద్దిపేట, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ కే. సాయి రమాదేవి గారి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్డియాక్ అరెస్ట్ సందర్భంలో సీపీఆర్ (CPR) పద్ధతిపై అవగాహన కార్యక్రమం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వినోద్, ప్రోగ్రాం అధికారి, సిద్దిపేట, సీపీఆర్ ప్రక్రియలో అనుసరించాల్సిన ప్రతి దశను వివరించారు. హఠాత్ గుండె ఆగిన సందర్భంలో ప్రాథమిక వైద్య సహాయం ఎలా అందించాలి, ఏ విధంగా స్పందించాలి అనే అంశాలపై కోర్టు సిబ్బంది, న్యాయవాదులకు స్పష్టమైన అవగాహన




కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది అడిగిన ప్రశ్నలకు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ఈ అవగాహన శిబిరంలో శ్రీ జయ ప్రసాద్ (ఐ-అడిషనల్ జిల్లా సెషన్స్ న్యాయమూర్తి), శ్రీ మిలింద్ కాంబ్లే (ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి), బి. సాధన (ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి), శ్రీ సిహెచ్. జనార్ధన్ రెడ్డి (బార్ అసోసియేషన్ అధ్యక్షుడు), డా. ధర్మరాజ్ (జిల్లా వైద్య ఆరోగ్య అధికారి), కోర్టు సిబ్బంది, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక వైద్య సహాయం అందించగల సామర్థ్యాన్ని పెంపొందించుకున్నారు. ప్రజల ప్రాణాలను రక్షించడంలో సీపీఆర్ పద్ధతి ఎంత ముఖ్యమో ఈ శిబిరం ద్వారా స్పష్టమైంది. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల ఆరోగ్య భద్రతకు తోడ్పాటుగా నిలిచింది.

# యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన

**- సరిహద్దులు ఖరారు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం**

**నల్లగొండ, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్పగూడెం వద్ద ఉన్న సర్వే నంబర్ 214లోని ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ భూమిని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదించిన నేపథ్యంలో, మొత్తం 25 ఎకరాల స్థలంలో పాఠశాల భవనాల నిర్మాణానికి అవసరమైన సరిహద్దులను ఖరారు చేసి, మ్యాప్‌తో సహా



ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంలో భాగంగా తరగతి గదులు, హాస్టల్, డార్మెటరీ, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఆట స్థలం, ఆడిటోరియం వంటి అధునాతన సౌకర్యాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ స్థల పరిశీలనలో కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్, తహసిల్దార్ సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు. భవిష్యత్ తరాలకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించేందుకు ఈ పాఠశాల నిర్మాణం కీలకంగా మారనుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అవగాహన సదస్సు



**హుస్నాబాద్, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సహాస్ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు సి.జి.ఐ. ఆధ్వర్యంలో "సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఇటికాల చిన్న, వైస్ ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ నైనాదేవి పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ బిక్షపతి మాట్లాడుతూ, అభివృద్ధి చెందుతున్న దేశంగా భారతదేశం ముందుకు సాగుతున్నప్పటికీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సమస్య అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా మారిందన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వమే కాక, స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నాయని ప్రశంసించారు.ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఇటికాల చిన్న మాట్లాడుతూ, తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్త, రీసైకిలబుల్ చెత్త అనే నాలుగు రకాల చెత్తల గురించి విద్యార్థులకు వివరించారు. చెత్తను వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, వేరు చేయకపోతే కలిగే నష్టాలు గురించి చర్చించారు. హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామపంచాయతీల్లో ప్రతిరోజూ డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెత్త సేకరణ, రీసైకిలింగ్, కంపోస్టింగ్ ప్రక్రియలు, 2016 నిబంధనల ప్రకారం అమలవుతున్న విధానాలు, బయోగ్యాస్, ఎరువుల తయారీ, సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్ విధానం, ప్లాస్టిక్ నివారణకు స్టీల్ బ్యాంకుల వినియోగం వంటి అంశాలపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం, సహాస్ ఎన్జీవో ఫీల్డ్ సూపర్వైజర్లు బాలరాజ్, సంపత్, వినీత్, శ్రావనేష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# తంగడపల్లిలో సదర్ పండుగ సందడి

**- యాదవుల ఐక్యతకు ప్రతీకగా దున్నపోతుల ఆటలు**



**చేవెళ్ల, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని తంగడపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ పండుగను ఘనంగా నిర్వహించారు. కావలి మణీత్, గొంగుపల్లి శ్రీపాల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, నాయకులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగ సందర్భంగా దున్నపోతుల ఆటలు, సాంప్రదాయ పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. "సదర్ పండుగ చూడు దున్నపోతుల ఆట చూడు%ా%" అంటూ చిన్నా -పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా గొంగుపల్లి శ్రీపాల్ మాట్లాడుతూ, "సదర్ పండుగ మన యాదవ సమాజ ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రతి ఒక్కరూ ఐక్యతతో పాల్గొని ఆనందించాలి" అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ అనుష సత్తయ్య గౌడ్, షాబాద్ రాములు, కావలి కృష్ణయ్య, సాయికుమార్, రమేష్ గౌడ్, రవితేజ, కావలి కృష్ణ, షాబాద్ అనిల్, షాబాద్ కిట్టు, గొంగుపల్లి శ్రీకాంత్, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు పలు గ్రామాల నాయకులు పాల్గొని పండుగకు మరింత వైభవం చేకూర్చారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శ



**ఎలిగేడు, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గురువారం ఎలిగేడు మండలంలోని లాలపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన కుటుంబాలను పరామర్శించారు. మానవీయతతో కూడిన ఈ పరామర్శలో ఆయన ఏలేటి రాజేశ్వర్ రెడ్డి, మీ నువ్వు సతీష్, బాసంపెల్లి శ్రీను, మల్లయ్య కుటుంబాలను ప్రత్యేకంగా పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన వెంట ఎలిగేడు మండల తెరాస పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, సీనియర్ తెరాస నాయకులు తానిపర్తి మోహన్ రావు, బద్దం తిరుపతిరెడ్డి, బాసంపెల్లి రాజేశం, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల ఆవేదనను అర్థం చేసుకుంటూ, వారి కుటుంబాలకు అండగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ అవగాహన శిబిరం




**సిద్దిపేట, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ కే. సాయి రమాదేవి గారి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కార్డియాక్ అరెస్ట్ సందర్భంలో సీపీఆర్ ) పద్ధతిపై అవగాహన కార్యక్రమం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వినోద్, ప్రోగ్రాం అధికారి, సిద్దిపేట, సీపీఆర్ ప్రక్రియలో అనుసరించాల్సిన ప్రతి దశను వివరించారు. హఠాత్ గుండె ఆగిన సందర్భంలో ప్రాథమిక వైద్య సహాయం ఎలా అందించాలి, ఏ విధంగా స్పందించాలి అనే అంశాలపై కోర్టు సిబ్బంది, న్యాయవాదులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది అడిగిన ప్రశ్నలకు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు.ఈ అవగాహన శిబిరంలో శ్రీ జయ ప్రసాద్ (ఐ–అడిషనల్ జిల్లా సెషన్స్ న్యాయమూర్తి), శ్రీ మిలింద్ కాంబ్లే (ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి), బి. సాధన (ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి), శ్రీ సిహెచ్. జనార్ధన్ రెడ్డి (బార్ అసోసియేషన్ అధ్యక్షుడు), డా. ధర్మరాజ్ (జిల్లా వైద్య ఆరోగ్య అధికారి), కోర్టు సిబ్బంది, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక వైద్య సహాయం అందించగల సామర్థ్యాన్ని పెంపొందించుకున్నారు. ప్రజల ప్రాణాలను రక్షించడంలో సీపీఆర్ పద్ధతి ఎంత ముఖ్యమో ఈ శిబిరం ద్వారా స్పష్టమైంది. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల ఆరోగ్య భద్రతకు తోడ్పాటుగా నిలిచింది.

# లయన్స్ క్లబ్ సేవలు సమాజానికి ఆదర్శం

**కల్వకుర్తి, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచవ్యాప్తంగా 210 దేశాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సేవలు అమోఘమని, కల్వకుర్తి లయన్స్ క్లబ్ కూడా అదే దిశగా సేవా పథంలో ముందుకు సాగుతోందని లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి కల్వకుర్తి పట్టణంలోని కేబిన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 2025–26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ అధ్యక్షుడిగా, గోపాల్ కార్యదర్శిగా, శ్రీనివాస్ రెడ్డి కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "లయన్స్ క్లబ్ ద్వారా వైద్య శిబిరాలు, కంటి శిబిరాలు, విపత్తుల సమయంలో ఆపదలో ఉన్నవారికి చేయూత వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల విలువైన సేవలు ప్రపంచవ్యాప్తంగా అందిస్తున్నాం" అని తెలిపారు.




ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ చెన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ, "లయన్స్ సభ్యులు టీం వర్క్ ద్వారా సేవలు నిర్వహిస్తూ క్లబ్ అభివృద్ధికి బాటలు వేయాలి. ముఖ్యంగా వైద్య సేవలపై దృష్టి పెట్టాలి" అని సూచించారు. లయన్ జూలూరు రమేష్ బాబు, జూలూరు రఘు మాట్లాడుతూ, "ఆమనగల్ క్లబ్ సేవలకు దీటుగా కల్వకుర్తి క్లబ్ సేవలు కొనసాగాలి" అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రీజియన్ ఛైర్మన్ జనార్దన్ రెడ్డి, జోన్ ఛైర్మన్ లింగయ్య, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మచర్ల రమేష్ పాల్గొన్నారు. గత సంవత్సరం 150 సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. ప్రోగ్రాం ఛైర్మన్ శివా జగదీశ్వర్, కో ఛైర్మన్ జూలూరు సత్యం, క్లబ్ సభ్యులు, ప్రముఖులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లయన్స్ క్లబ్ సేవలు సమాజానికి ఆదర్శం




**కల్వకుర్తి, అక్టోబర్ 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచవ్యాప్తంగా 210 దేశాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సేవలు అమోఘమని, కల్వకుర్తి లయన్స్ క్లబ్ కూడా అదే దిశగా సేవా పథంలో ముందుకు సాగుతోందని లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం రాత్రి కల్వకుర్తి పట్టణంలోని కేబిన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 2025 –26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ అధ్యక్షుడిగా, గోపాల్ కార్యదర్శిగా, శ్రీనివాస్ రెడ్డి కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "లయన్స్ క్లబ్ ద్వారా వైద్య శిబిరాలు, కంటి శిబిరాలు, విపత్తుల సమయంలో ఆపదలో ఉన్నవారికి చేయూత వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల విలువైన సేవలు ప్రపంచవ్యాప్తంగా అందిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ చెన్న కిషన్ రెడ్డి మాట్లాడుతూ, "లయన్స్ సభ్యులు టీం వర్క్ ద్వారా సేవలు నిర్వహిస్తూ క్లబ్ అభివృద్ధికి బాటలు వేయాలి. ముఖ్యంగా వైద్య సేవలపై దృష్టి పెట్టాలి" అని సూచించారు. లయన్ జూలూరు రమేష్ బాబు, జూలూరు రఘు మాట్లాడుతూ, "ఆమనగల్ క్లబ్ సేవలకు దీటుగా కల్వకుర్తి క్లబ్ సేవలు కొనసాగాలి" అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రీజియన్ ఛైర్మన్ జనార్దన్ రెడ్డి, జోన్ ఛైర్మన్ లింగయ్య, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మచర్ల రమేష్ పాల్గొన్నారు. గత సంవత్సరం 150 సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. ప్రోగ్రాం ఛైర్మన్ శివా జగదీశ్వర్, కో ఛైర్మన్ జూలూరు సత్యం, క్లబ్ సభ్యులు, ప్రముఖులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రూప్ 2 అధికారిగా ఎంపికైన

# ఎస్ సిడిడి ఉద్యోగి

### నేడు ఘనంగా వీడ్కోలు...

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ...

స్టాఫ్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ లత ఆధ్వర్యంలో కార్యక్రమం...







**సూర్యాపేట, అక్టోబర్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఎస్ సి డి డి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ఉమెన్స్ స్టేట్ ప్రెసిడెంట్ మరియు సూర్యాపేట డిఎస్సిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ మరియు సూర్యాపేట అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీమతి కె.లత ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ సూర్యాపేట ఏ ఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మందడి శ్యాంసుందర్ రెడ్డి కి శుక్రవారం ఏ ఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయంలో ఘనంగా సన్మాన, వీడ్కోలు కార్యక్రమం జరగనున్నది. ఇక సన్మాన పూర్వాపరాలలోకి వెళితే సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన శ్యాంసుందర్ రెడ్డి 2014లో పోటీ పరీక్షలలో నెగ్గి రెవెన్యూ డిపార్ట్మెంట్ లో వీఆర్వోగా నియమితులై, ఆ వ్యవస్థ రద్దు కావడంతో 2022లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో సూర్యాపేట జిల్లా ఏ ఎస్ డబ్ల్యూ ఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. పోటీ పరీక్షలపై మక్కువ ఉన్న శ్యాంసుందర్ 2022లో పోటి పరీక్షలలో ఉత్తీర్ణుడై గ్రూప్ 2 అధికారిగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా నియమితులు కావడం జరిగింది. ఈ మేరకు ఎస్ ఐ గా విధులలో చేరనున్న సందర్భంగా ఎస్సీడిడి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ శ్రీమతి కే.లత చొరవ తీసుకొని సూర్యాపేట డిఎస్సిడిఓ కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ సహకారం తో సూర్యాపేట ఏఎస్డబ్ల్యూ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు శ్యామ్ సుందర్ కు వీడ్కోలు సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలువురు అధికారులు ఆత్మీయులు శ్రేయోభిలాషులు హాజరు కానున్నారు అన్నారు.

# దేవరకొండ అభివృద్దే ప్రధాన లక్ష్యం

**దేవరకొండ లో రోడ్లకు 470 కోట్లు మంజూరు.**

**ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్.**



**దేవరకొండ అక్టోబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండనియోజకవర్గం అభివృద్ధి ప్రధాన లక్ష్యం అని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండలో ఆయన నివాసంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ,దేవరకొండ నియోజకవర్గం పరిధిలో రోడ్ల నిర్మాణానికి 470 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. పంచాయతీల శాఖ, ఆర్ అండ్ బి, గిరిజన శాఖ, హమ్ నిధుల నుండి నియోజకవర్గ పరిధిలో బీటీ రోడ్లు, కాజ్ వే ల నిర్మాణానికి గాను 470 కోట్ల నిధులు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని కొండమల్లేపల్లి లో ఆర్టిఏ కార్యాలయం మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రవీంద్ర కుమార్ వ్యక్తిగత విమర్శలకు రాజకీయ సవాల్ విసిరిన ఎమ్మెల్యే బాలు నాయక్ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేసిన రాజకీయ ప్రత్యర్థి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ... వ్యక్తిగత ఆరోపణలు పునరావృతం అయితే మీ చిట్టా విప్పుతానని హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో రవీంద్ర కుమార్ స్వగ్రామం రత్య తండా తో పాటు ఇటీవల కొంతమందిని కాంగ్రెస్ కార్యకర్తలను బిఆర్ఎస్ లో చేర్చుకున్న పెద్ద ఆడిచర్లపల్లి మండలం ధర్మరేఖ్యతండాలలో నువ్వు గాని, నీ మనుషులను గాని నిలబెట్టి గెలవాలని, మీరు గెలిస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తానని, రాబోయే ఎన్నికలలో మా సత్తా ఏంటో చూపిస్తామని రవీంద్ర కుమార్ కు ఎమ్మెల్యే బాలునాయక్ రాజకీయ సవాల్ విసిరారు.

## 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత




**దేవరకొండ అక్టోబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్ ).** దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామ శివారు లో వి.నారాయణ రెడ్డి ఎస్ ఐ, ఎం.శివ పిసి-5114, రాజకుమార్ పిసి-5139 పెట్రోల్లింగ్ నిర్వహిస్తుండగా నసర్లపల్లి గ్రామం, చింతపల్లి మండలం నుండి దేవరకొండ వైపు వెళ్తున్నా వాహనం టాటా ఎస్-నెం టిస్31 టి 0193 ను ఆపి తనికి చేయగా ఆ వాహనం లో ప్రజాపంపిణీ బియ్యం 50 బస్తాలు ఒక్కొక్క బస్తా దాదాపు 40కేజి లు మొత్తం గా 20 క్వింటాలు ఉన్నాయి. యజమాని వివరాలు ఆరా తీయగా షైక్ మురియాభీ భర్త జానీమియా వయస్సు: 45సం. కులం:ముస్లిం ఆర్ వో.నసర్లపల్లి గ్రామం, చింతపల్లి మండలం. అనే మహిళా అక్రమంగా తక్కువ రేటుకు గ్రామ ప్రజల వద్ద కొని ఎక్కువ దరలకు అమ్మడానికి నాగర్ కర్నూల్ జిల్లా, వంగూర్ మండలం, తిమ్మాయిపల్లి గ్రామం తరలించి అక్కడ నాయిని సంపతయ్య తండ్రి పెద్ద బాలయ్య కు అమ్ముతున్నట్లు తెలుసుకొని దేవరకొండ పోలీసు స్టేషన్ లో కేస్ నమోదు చేసి దృరప్తు చేస్తున్నట్లు దేవరకొండ ఇన్స్పెక్టర్ పి.వెంకట్ రెడ్డి తెలిపారు.

# టీనేజ్ సైకాలజీ

## సోషల్ మీడియాలో చిక్కుకున్న మనసులు



రాత్రి నిద్రకు ముందో, ఉదయం కళ్ళు తెరవగానే అయినా
స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌లో మెరిసేది సోషల్ మీడియా యాప్‌లే.
ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, డిస్కార్డ్, టెలిగ్రామ్
ఈ యాప్‌లు యువత మనసుల చుట్టూ అజ్ఞాతపు వల వేసాయి.
ఇవి కేవలం కమ్యూనికేషన్ సాధనాలు మాత్రమే కాదు ం
ఇప్పటికే టీనేజర్లు తమను తాము ఎలా చూసుకుంటారో, ఎలా భావిస్తారో
అన్నింటినీ ఈ డిజిటల్ ప్రపంచమే నిర్దేశిస్తోంది.

**మానసిక ఆరోగ్యానికి ముప్పు**
సోషల్ మీడియా విపరీత వినియోగం వల్ల
ఆందోళన, డిప్రెషన్, ఒంటరితనం వంటి సమస్యలు పెరుగుతున్నాయి.

ఇన్‌స్టాగ్రామ్ లాంటి ప్లాట్‌ఫారమ్‌లు చూపించే కృత్రిమ జీవనశైలిని చూసి,
తమ జీవితమంటే నిరాశగా భావించే టీనేజర్లు తారసపడుతున్నారు.

"నా ఫోటోకు లైక్‌లు రావట్లేదు",
"నా ఫ్రెండ్‌కి అంత ఫాలోయింగ్ ఉంది కానీ నాకు ఎందుకు లేదు?"
అని తార్కాణం లేకుండా తమ విలువను లెక్కించుకుంటున్నారు.

లైక్‌లు, కామెంట్‌లు మానవ సంబంధాల స్థానం దక్కించుకున్నాయి.
వీటివల్ల లభించే తాత్కాలిక సంతోషం తర్వాత
మళ్లీ నిరుత్సాహం, ఆత్మన్యూనతా భావం పెరుగుతోంది.

**రూపం పట్ల భ్రాంతులు**
సోషల్ మీడియా చూపించే ఫిల్టర్ ప్రపంచం
"అందం అంటే ఇదే" అన్న ఒక తప్పుడు భావనను పెంచుతోంది.

**తమ ఫోటోలు చూసి**
"నేను బొద్దుగా ఉన్నాను", "నేను అందంగా లేను" అని
తమమీదే అనవసర విమర్శలు చేసుకుంటున్నారు.

Fitspiration,Thinspiration' లాంటి కంటెంట్
జీరో సైజ్ లేదా సిక్స్‌ప్యాక్ కోసం బలవంతపు తపనను పెంచుతోంది.
దాంతో ఆహార అలవాట్లలో మార్పులు,
ఆరోగ్యంపై దుష్ప్రభావం తప్పదు.

**నిజమైన సంబంధాల నుండి దూరం**

సోషల్ మీడియా మన కమ్యూనికేషన్ పద్ధతిని పూర్తిగా మార్చేసింది.
ఇది ఒకవైపు ప్రపంచాన్ని దగ్గర చేస్తే,
మరోవైపు మనసులను దూరం చేస్తోంది.

డిజిటల్ చాట్‌లలో ఆత్మీయత కనపడినా
నిజ జీవితంలో మాట్లాడే ధైర్యం తగ్గిపోతోంది.

సైబర్ బుల్లీయింగ్, ట్రోలింగ్ వల్ల
అనేకమంది యువత మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.
ఆన్‌లైన్ ఫ్రెండ్‌ల సంఖ్యే స్నేహమని పొరబడుతూ,
జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు ఒంటరితనంలో కూలిపోతున్నారు.

**సమతులతే పరిష్కారం**
సోషల్ మీడియాను పూర్తిగా వదిలేయడం అవసరం లేదు ం
కానీ దానిపై నియంత్రణ అవసరం తప్పనిసరి.
ప్రతి గంటకోసారి స్క్రీన్ నుండి దూరంగా ఉండండి.
కుటుంబంతో, స్నేహితులతో మాట్లాడండి. వ్యాయామం, ధ్యానం చేయండి.
ఆరోగ్యకరమైన ఆహారం తినండి.
స్పష్టమైన లక్ష్యాలను సెట్ చేసుకోండి.
రోజువారీ జర్నల్ రాయండి.
ప్రతిరోజూ మూడు కృతజ్ఞతలు రాయండి.
మీ హాబీల్లో సమయాన్ని పెట్టండి.
సోషల్ మీడియా మన జీవితంలో భాగమే
కానీ మనసుపై అధిపత్యం దానికి ఇవ్వకూడదు.

దాన్ని స్మార్ట్‌గా వాడితే అది సాధనం,
దానికే బానిసైతే అది బంధనం.

**సోషల్ మీడియా మన చేతుల్లో ఉండాలి మనసుల్లో కాదు! ??**

వ్యాసకర్త
చెరుకు జంగయ్య గౌడ్
సామాజిక కార్యకర్త



# రెడ్‌జోన్‌లో ఢిల్లీ..

## జాతీయ రాధానిలో భారీగా వాయు కాలుష్యం

**న్యూఢిల్లీ అక్టోబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** జాతీయ రాజధాని ఢిల్లీ నగరం వాయు కాలుష్యంతో సతమతమవుతోంది. దీపావళి వేడుకలు జరిగిన మూడు రోజుల తర్వాత కూడా ఎయిర్ క్వాలిటీ దారుణంగా ఉన్నది. గురువారం ఉదయం 5.30 గంటలకు సగటున ఢిల్లీలో వాయు నాణ్యత 325 వద్ద నమోదైంది. చాలా ప్రాంతాలు రెడ్‌జోన్‌లోనే ఉన్నాయి. ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయం సమీపంలోని దృశ్యాలు దృశ్యమానత తగ్గిపోయింది. తెల్లవారుజామున పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఢిల్లీలోని చాలా ప్రాంతాల్లో 300 నుంచి 400 మధ్య ఏక్యూఐ నమోదైంది. గురువారం ఉదయం 5.30 గంటలకు ఏక్యూఐ 511 వద్ద ఉంది.ఇదిలా ఉండగా.. సీపీసీబీ




నివేదిక ప్రకారం.. దీపావళి తర్వాత ఢిల్లీ నగరంలో గాలి నాణ్యత భారీగా పడిపోయింది. నగరం పీఎం 2.5 స్థాయి ఐదు సంవత్సరాల్లో అత్యంత దారుణంగా పెరిగాయి. దీపావళి తర్వాత 24 గంటల్లో సగటు PM 2.5 సాంద్రత క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రోగ్రాములకు చేరుకుంది. పండుగకు ముందు క్యూబిక్ మీటర్‌కు 156.6 మైక్రోగ్రాముల కంటే మూడు రెట్లు ఎక్కువ. 2021 నుంచి 2025 వరకు దీపావళి రాత్రి నుంచి మరుసటి రోజు ఉదయం PM 2.5 స్థాయి క్రమంగా పెరుగుతూ వస్తుంది. సగటు PM 2.5 స్థాయి 2021లో 163.1గా నమోదైంది. గాలి కాలుష్యం జనం తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికే ఢిల్లీ నగరంలో ఆంక్షలు అమలులోకి వచ్చాయి. పూసాలో 344, ఐఎండీ 333, షాదిపూర్ 318, పంజాబీభాగ్ 342, నార్త్ క్యాంపస్ 321, ముడ్కా 30, మందిర్ మార్గ్ 320, అశోక్ విహార్ 350, ఛాందిని చౌక్‌లో 328 ఏక్యూఐ నమోదైంది.

# విజయ్ వాహనాలన్నింటికీ 0277 నంబర్..

### దాని వెనుక ఉన్న ఎమోషనల్ కథ తెలుసా..?


**న్యూఢిల్లీ అక్టోబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
తమిళనాడు రాజకీయాల్లో స్టార్ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ఓ సంచలనంగా మారారు. వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పోటీ చేస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారాన్ని కూడా మొదలు పెట్టారు. అయితే, కరూర్ తొక్కిసలాట ఘటనతో ఆ ప్రచార ర్యాలీలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో విజయ్‌కి సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది.విజయ్ వద్ద పలు హైఎండ్ కార్లు ఉన్నాయి. గతేడాది రోల్స్ రాయిస్‌ను అమ్మేసిన తర్వాత తన గ్యారేజ్‌లోకి మూడు కొత్త వాహనాలను




యాడ్ చేశారు. అయితే, వాహనం ఏదైనా సరే దాని నంబర్ మాత్రం ఒకటే ఉండటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. విజయ్ వద్ద ప్రస్తుతం బీఎమ్‌డబ్ల్యూ ఎలక్ట్రిక్ కారు, లెక్సస్ ఎల్ఎమ్, టయోటా వెల్‌ఫైర్ ఉన్నాయి. వీటితోపాటూ ఎన్నికల ప్రచారం కోసం ఓ బస్సును కూడా కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఈ వాహనాలన్నింటికీ ఒకే నంబర్ ప్లేట్ ఉండటం విశేషం. ఆ వాహనాలన్నీ 0277 అనే నంబర్ (0277 Number)తోనే రిజిస్ట్రేషన్ అయ్యి ఉన్నాయి. బీఎమ్‌డబ్ల్యూకి TN 14 AH 0277, లెక్సస్ కారుకి TN 14 AL 0277, టొయోటా వెల్‌ఫైర్‌కు TN 14 AM 0277, టీవీకే ప్రచార బస్సుకు TN 14 AS 0277.. వీటన్నింటికీ 0277, 14 నంబర్లు కామన్‌గా ఉన్నాయి. అయితే, దీనివెనుక ఓ ఎమోషనల్ కథ ఉన్నట్లు తెలిసింది. విజయ్ చెల్లి విద్య చిన్నతనంలోనే ప్రాణాలు కోల్పోయింది. తనంటే విజయ్‌కి చాలా ఇష్టమట. విద్య చనిపోయిన తర్వాత విజయ్ డిప్రెషన్‌లోకి వెళ్లిపోయినట్లు ఆయన తల్లి ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. విద్యకు నివాళిగా ఆమె బర్త్ డే 14-02-77 డేట్‌ను విజయ్ తన వాహానాలకు నంబర్లుగా పెట్టుకోవడం విశేషం. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు విజయ్ చర్యను ప్రశంసిస్తున్నారు.

# క్రోమ్‌కు పోటీగా అట్లాస్..


### గూగుల్‌కు ఓపెన్‌ఏఐ సవాల్



**శాన్‌ఫ్రాన్సిస్కో: అక్టోబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
గూగుల్‌కు ఓపెన్‌ఏఐ గట్టి సవాల్ విసిరింది. అత్యంత ప్రజాదరణ గల క్రోమ్ వెబ్ బ్రౌజర్‌కు పోటీగా అట్లాస్ వెబ్ బ్రౌజర్‌ను ఆవిష్కరించింది. ప్రస్తుతం యాపిల్ ల్యాప్‌టాప్‌ల కోసం అట్లాస్‌ను విడుదల చేసింది. త్వరలోనే విండోస్, ఐఫోన్లు, ఆండ్రాయిడ్ డివైస్‌ల కోసం విడుదల చేయనున్నట్లు తెలిపింది. బ్రౌజర్ ఎలా ఉండాలి? దానిని ఎలా ఉపయోగించుకోవాలి? అనే అంశాలను పునరాలోచించుకోగలిగే అరుదైన, దశాబ్దానికి ఒకసారి వచ్చే అవకాశంగా అట్లాస్‌ను ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ అభివర్ణించారు.ఆయన ఇచ్చిన వీడియో ప్రజంటేషన్‌లో, సంప్రదాయ యూఆర్ఎల్ బార్ త్వరలోనే చాట్‌బాట్ ఇంటర్‌ఫేస్‌కు దారి చూపుతుందని, అది వెబ్‌ను సహజంగా నేవిగేట్ చేయడానికి యూజర్లకు ఉపయోగపడుతుందని తెలిపారు. ట్యాబ్స్ అద్భుతమేనని, అయితే, ఆ తర్వాత చెప్పుకోదగ్గ స్థాయిలో బ్రౌజర్ ఇన్నోవేషన్ జరగలేదని పేర్కొన్నారు. అట్లాస్‌లోని ప్రీమియం ఫీచర్లలో ఒకటి ఏజెంట్ మోడ్ అని, అది మరింత అభివృద్ధి చెందినదని తెలిపారు.

# ముంబైలో అగ్ని ప్రమాదం

**న్యూఢిల్లీ అక్టోబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఓ వాణిజ్య భవనంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. జోగేశ్వరి వెస్ట్ ఏరియాలోగల జేఎంఎస్



బిజినెస్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పుతున్నారు. భవనం పై అంతస్తులో పలువురు చిక్కుకున్నారు. వారిని కిందకు దించేందుకు రెస్క్యూ టీమ్స్ ప్రయత్నిస్తున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.


# మాజీ రాష్ట్రపతి విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి

**తిరువనంతపురం, అక్టోబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణన్‌కు చెందిన విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. కేరళ రాజ్‌భవన్‌లో నారాయణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దళిత కమ్యూనిటీకి చెందిన నారాయణన్.. 1997 నుంచి 2002 వరకు రాష్ట్రపతిగా విధులు నిర్వర్తించారు. ఆయన సేవలు స్మరించేందుకు ఛాతి భాగం వరకు ఉన్న నారాయణన్ ప్రతిమను ఏర్పాటు చేశారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్




కోవింద్, బీహార్ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్, సీఎం విజయన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ తర్వాత ముర్ము మాట్లాడారు. కేఆర్ నారాయణన్ జీవితం ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు.

# ఆయుధాల కొనుగోళ్ల ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం




**న్యూఢిల్లీ అక్టోబర్ 23. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
రూ.79,000 కోట్ల విలువైన మిలటరీ హార్డ్‌వేర్, ఆయుధాలను కొనుగోలు చేసే ప్రతిపాదనను కేంద్రం గురువారం ఆమోదించింది. సైన్యం యుద్ధ సామార్థ్యాన్ని బలోపేతం చేసే నాగ్ క్షిపణులు, యుద్ధనౌకలు, ఎలక్ట్రానిక్ నిఘా మరియు పర్యవేక్షణ వ్యవస్థలు ఉన్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ సముపార్జన మండలి (డిఎసి) సమావేశం ఈ ప్రతిపాదనను ఆమోదించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత సేకరణకు సంబంధించి ఇది రెండవ ప్రధాన నిర్ణయం. ఆగస్ట్ 5న రూ.67,000 కోట్ల విలువైన సేకరణ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. సుమారు రూ.79,000 కోట్ల మొత్తం వ్యయం అయ్యే వివిధ ప్రతిపాదనలను డిఎసి ఆమోదించిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.